మలన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్: మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదివారం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడుభాస్కర్ యాదవ్, నాయకులు భాగ్యారెడ్డి, ఒగ్గు శంకర్ ఉన్నారు.

మంత్రులను కలిసిన చీర్యాల్ ఆలయ చైర్మన్

కీసర: మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబును చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ ఆదివారం కలిశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో మంత్రులను ఆలయ చైర్మన్ కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న కాలనీవాసులు

ఉప్పల్, సెప్టెంబర్ 22 : పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయని 320సీ జిల్లా లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ వి. కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం హౌసింగ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగరి గ్రీన్‌సిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫస్ట్ వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి, రెండవ వైస్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతి నిధులు, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సిబ్బంది, విజయ డయాగ్నస్టిక్ ప్రతి నిధులు, క్లాప్ దంత వైద్యవాల, సన్సీడ్ వైద్యశాల సిబ్బంది, కాలనీప్రతినిధులు పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్యం

చిన్నారుల భరత నాట్య భంగిమ.

రామంతాపూర్.సెప్టెంబర్ 22: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉప్పల్ మినీ శిల్పారామంలో రాయచూర్‌నుంచి వచ్చిన శ్రీరాఘవ నాట్యామృత కళానికేతన్ నాట్యగురువులు శ్రీశేయస్‌జోషి శిష్య బృందం చే భరత నాట్య ప్రదర్శన ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది. గణేశా గానం,త్రిమాతకౌత్వం, శివస్థుతి,దశావతారం,అన్నమయ్య కృతి,కళింగ నర్తన,అభంగనృత్యం ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో శ్రీశ్రేయస్ , భవాని,కృతిక,వర్ష,భవ్య,సన్నిధి,శ్రీనిధి,మనస్వి,ఖుషి,ఆపేక్ష పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేసిన రామంతాపూర్ రెడ్డి సంఘం

రామంతాపూర్,సెప్టెంబర్ 22: కెప్టెన్ వీరరాజారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రామంతా పూర్ రెడ్డి సంఘం భవన్‌లో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు రామంతాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పసుల ప్రభాకర్ రెడ్డి, తడిసిన సురేందర్‌రెడ్డి, ధర్మమాధవరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి,కాంతాల నారాయణరెడ్డి , మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రమీలారెడ్డి, సంగం ప్రతినిధులు రావినర్సింహా రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఎలిఫెంట్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 22: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి 2వ వార్డులోని ఎలిఫెంట్ కాలనీలో రూ. 75 లక్షలతో చేపట్టిన అంతర్గత మురికి కాలువ, సీసీ రోడ్డు పనులను ఆదివారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు నాగేష్‌గౌడ్, కో-అప్షన్ సభ్యులు అశోక్‌గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు కలెక్టరేట్‌కు తరలిరావాలి

కీసర, సెప్టెంబర్ 22: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలుపడంతో కీసరలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు మేడ్చల్ కలెక్టరేట్ ఆఫీసులో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తామని, అందుకు జిల్లాలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేశ్‌గుప్త కోరారు.

ప్రజల ప్రాణాలు..గాలిలో దీపమేనా?

- డంపింగ్‌యార్డ్ సమీపంలో రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంత
- రోడ్డు దాటాలంటే భయపడుతున్న వాహనదారులు
- పట్టించుకోని జవహర్‌నగర్ కార్పొరేషన్ అధికారులు

వరద ప్రవాహానికి డంపింగ్‌యార్డు సమీపంలో నీటిలోనే నిలిచిపోయిన వాహనాదారులు

జవహర్‌నగర్, సెప్టెంబర్ 22: భారీ వర్షాలకు వరద ప్రవాహం ఏరులై పారుతుంది. ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా ఆరిపోవాల్సిందే... మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయే ప్రమాదం చోటుచేసుకుంది. జవహర్‌నగర్ కార్పొరేషన్ డంపింగ్ యార్డు సమీపంలో భారీ వర్షాలకు ఆ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు రోడ్డు దాటాలంటే బతకు జీవుడా అంటూ ప్రయాణం చేయాల్సిందే. గతంలోనే వర్షాభావానికి వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద ఉధృతి మరింత పెరిగింది. వాహనదారులకు హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రమాదాన్ని అంచనా వేయలేక... కార్లు, ఆటోవాలాలు, మోటార్ సైకిల్‌లు వరదలో చిక్కుకున్నాయి. వాహనదారులు తమ ప్రాణాలను అరచేతిలో పట్టుకుని ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు మేల్కొని ప్రాణ, ఆర్థిక నష్టాలను నివారించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారుకోరుతున్నారు.

సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్, సెప్టెంబరు 22: మొయినాబాద్‌లోని స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన నైపుణ్యం 2024 లో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానం సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, పీడీలు రవీందర్, రత్నకుమార్‌లను కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత, పీఆర్‌వోరవిసుధాకర్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత

ఆయుష్మాన్ భారత్‌లో వృద్ధులు చేరండి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 22: ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనలో వృద్ధులు చేరాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు వైద్య ఖర్చుల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం ఉపయోగ పడుతుందనారు.వైద్య పరీక్షలు, చికిత్స, మెడికల్ ఇంప్లాంటేషన్, ఆహారం, నాన్-ఇంటెన్సివ్, ఇంటెన్సివ్ కేర్ సేవవు, రోగనిర్ధారణ పరీక్షలను ఆయుష్మాన్ భారత్ ద్వారా పొందవచ్చని అన్నారు. 70సంవత్సరాల వయసు గతవారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా కవరేజీ లభిస్తుందని అన్నారు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న సీనియర్ సిటిజన్లకు కూడా ఈ స్కీమ్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. వివరాలకు ఫోన్ నంబర్లు- 9133999507, 9154959927, 9154959928లో సంప్రదించాలని కోరారు.

నేడు కీసరగుట్టలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, సెప్టెంబర్ 22: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

పెంపుడు కుక్కలకు రేపు వ్యాక్సినేషన్

మేడ్చల్,సెప్టెంబరు22 : మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో పెంపుడు కుక్కలకు బ్లూ క్రాస్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన వ్యాక్సినేషన్ చేయనున్నట్టు కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని పెంపుడు జంతువులు ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, సెప్టెంబర్ 22:కీసరలో మొరుగు యాదమ్మ అనారోగ్యంతో చనిపోయింది. ఆదివారం గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గుర్రం శ్రీధర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

సీపీఐఎం నాచారం మహాసభ కార్యదర్శిగా పి. గణేశ్

రామంతాపూర్,సెప్టెంబర్ 22: సీపీఐఎం నాచారం మహాసభ కార్యదర్శిగా పి. గనేశ్ నియామకం ఆదివారం నాచారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జరిగింది. అంతకు ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నాచారంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. సర్కిల్ కమిటీకి డెలిగెట్స్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బివి.సత్యానారాయణ,కొండల్‌రెడ్డి,ప్రభాకర్,నూర్జహన్, సరోజ,బి. శ్రీనివాస్,రాంబాబు, సుధీర్, మణెమ్మ,రామకృష్ణ,ఎం రాజు.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

మేడ్చల్,సెప్టెంబరు 22: రక్తదానం ప్రాణదానంతో సమానమని మేడ్చల్ పట్టణంలోని సంప్రద దవాఖాన చైర్మన్ డాక్టర్ సందీప్ అన్నారు. ఆదివారం దవాఖాన డాక్టర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో దవాఖాన ఆధ్వర్యంలో ప్రజల సహాయార్థం రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. దవాఖాన వార్షికోత్సవం సందర్భంగా ఈనెలాఖరు వరకు ఉచితంగా ఓపీడీ సేవలు అందించడంతో పాటు రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నామన్నారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న డాక్టర్ సందీప్

29న ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష

దీక్ష కరపత్రాలను విడుదల చేస్తున్న సభ్యులు

మేడ్చల్ కలెక్టరేట్: జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఈనెల 29న ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించే నిరసన దీక్ష ను విజయవంతం చేయాలని నిరసన దీక్ష సన్నాహక కమిటీ సభ్యులు పద్మాచారి కోరారు. దమ్మాయిగూడలో ఆదివారం నిరసన దీక్షకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. దీక్షకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సంజీవరెడ్డి, స్వర్ణ, సమ్మిరెడ్డి,శిలేష్, సందీప్ ఉన్నారు.

లక్ష్మీనగర్ కాలనీలో మురుగు..పరుగు

కాప్రా, సెప్టెంబర్ 22: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైన్లు, మ్యాన్‌హోళ్లలో మురుగు నిండిపోయి మ్యాన్‌హోళ్లగుండా వీధుల్లోకి మురుగునీరు ప్రవహిస్తుండటంతో స్థానికులు అవస్థలు పడ్తున్నారు. దీనికి తోడు తరచూ కురిసే వర్షాల వల్ల వర్షపునీరు వీధుల్లోని చేరడంతో నడవడానికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టకపోవ డంతో సమస్య అలాగే ఉండి పోయిందని లక్ష్మీనగర్ వాసులు తెలిపారు. ఈ విషయాన్ని జలమండలి డీజీఎం సతీష్ దృష్టికి తేగా తగిన చర్యలు తీసుకుంటామని, మురుగు సమస్య తీరుస్తామని తెలిపారు.

మచ్చ బొల్లారం డివిజన్ సూర్యనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ సభ్యులు,నాయకులు



మచ్చ బొల్లారం డివిజన్ రామేశ్వరనగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే

మల్కాజిగిరి, సెప్టెంబర్ 22: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ సూర్యనగర్, రామేశ్వర్ నగర్ కాలనీల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అక్కడి స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సూర్యనగర్ కాలనీ, రామేశ్వర్‌నగర్ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌యాదవ్, రాజయ్య, సుఖీందర్ సింగ్, ధర్మరాజు, వీరబ్రహ్మం, వినోద్‌సింగ్, రాజేందర్, వీరయ్య, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

మేడ్చల్, సెప్టెంబరు 22 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు తెలంగాణ టుడే, నమస్తే తెలంగాణతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు రిఫ్లెక్షన్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ రమణ ముప్పాల ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. 2014లో యూపీఎస్సీ అర్హత సాధించి, రక్షణ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ వివేకానంద సదస్సు ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్‌శ్రీలత పాల్గొంటారని ఆయన తెలిపారు.

చెత్తాచెదారం, పిచ్చిమొక్కల తొలగింపు

డీ.పోచంపల్లిలోని చింతలకుంట చెరువువద్ద రోడ్లను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

దుండిగల్, సెప్టెంబర్ 22: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కుంటలు, బతుకమ్మ ఘాట్‌లు, కాలువల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను శుభ్రం చేయడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పిచ్చిమొక్కలను తొలగించారు. అదే విధంగా ఇటీవల ఘననాథుల విగ్రహాలను పలుచెరువుల్లో నిమజ్జనం చేసిన నేపథ్యంలో చెరువుల్లోని గణపతి ప్రతి మల అవశేషాలను తొలగించారు.

మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్

మాదాపూర్, సెప్టెంబర్ 22: మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించి.. తమ కాళ్లపై తాము నిలబడాలని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు.

చందానగర్ హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద హుడా కాలనీలో నివాసం ఉంటున్న వాచ్‌మన్ పనులు చేస్తున్న 3 కుటుంబాలకు హోప్ ఫౌండేషన్ చైర్మన్ సభ్యులతో కలిసి ఆదివారం కుట్టు మిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు. స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఇప్పటి వరకు వందలాది మంది మహిళల కు కుట్టు మిషన్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న గణపతి నిమజ్జనాలు

భారీ గణనాథుడిని కాప్రా చెరువులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం.

కాప్రా, సెప్టెంబర్ 22: కాప్రా చెరువులో వినాయకుల నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. కాప్రా, ఏఎస్‌రావునగర్, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, కుషాయిగూడ ప్రాంతాల నుంచి గణనాథులను వాహనాల ద్వారా కాప్రా చెరువుకు తరలించి క్రేన్‌ల ద్వారా వినాయకులను చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. ఆదివారం ఉదయం వరకు మూడు అడుగుల కంటే ఎత్తుగా ఉన్న మొత్తం 2372 విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసినట్టు జీహెచ్‌ఎంసీ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు 97 పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు అధికారులు తెలిపారు.

అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి

సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టు సంఘం నేతలు

దుండిగల్, సెప్టెంబర్ 22: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వీఐపీ ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న వారం రోజుల్లో ప్రాంతాలవారీగా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని తెలిపారు. వచ్చే నెలలో తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి, కోశాధికారి భిక్షపతి, ఆయా ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా..

మియాపూర్ , సెప్టెంబర్ 22: పదవుల పరంగా ఏ స్థాయిలో ఉన్నప్పటికీ కాలనీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పీఏసీ చైర్మ న్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కాలనీల సంపూర్ణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆల్విన్ కాలనీ డివిజన్, మాధవీ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ స్థానికులు ఆదివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి వినతి సమర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే కాలనీల్లో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే కాలనీ వాసులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామన్నారు. కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, పరిశుభ్రమైన తాగునీరు,విద్యుత్, కమ్యూనిటీహాల్ ఇతర అన్ని మౌలిక వసతులను మరింతగా విస్తరిస్తామని పేర్కొన్నా రు.